ప్రజా **రిపబ్లిక్**

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -158 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం13 సెప్టెంబర్ 2025


# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో
# అభివృద్ధి ప్రణాళికలు

## అమరావతిలో నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు






- రానున్న దశాబ్దకాలంలో మారనున్నరూపురేఖలు
- ఖలిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
- మెడికల్ కాలేజీలపై జగన్ అబద్ధాలు చెబుతున్నారన్న చంద్రబాబు
- నిర్మించకుండానే నిర్మించామని ప్రచారం చేసుకున్నారని విమర్శ
- తాము అమలు చేసేది పీపీపీ విధానమేనని స్పష్టీకరణ
- కాలేజీల నిర్వహణ ప్రభుత్వానిదేనని హామీ

అమరావతి **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** భారతదేశానికి నాలుగోసారి ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగు తాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది.



## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్
# ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక

2లో.

## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిగతాది 2లో...

# లిక్కర్ కేసుతో సంబంధం లేదు

### తనకు లిక్కర్ అంటేనే పడదన్న చెవిరెడ్డి



విజయవాడ **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** విజయవాడలో కోర్టు వద్ద మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హల్‌చల్ చేశారు.. ఏపీ మద్యం స్కాం కేసులో అరెస్ట్ అయిన ఆయన.

## మూడు రాజధానులు కాదు..
# వికేంద్రీకరణ అన్నాం

- విజయవాడ-గుంటూరు మధ్య రాజధానితో ఖర్చు తగ్గుతుంది
- మాయాబజార్‌తో కోటరీ జేబులు నింపే పనిలో చంద్రబాబు
- రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల



2లో.

## 48 గంటల్లో ధాన్యం డబ్బులు
# రైతుల ఖాతాల్లో వేస్తాం

- ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా
- రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతాం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



కాకినాడ **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. శుక్రవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు- అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు- చెప్పారు. అంచనాలకు మించి సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు

# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

### మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ
### ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ



2లో.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

### తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

2లో.



# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)
ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.

## మెడికల్ కాలేజీలనిర్వహణ ప్రభుత్వానిదే

ఏపీలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ




నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు స్పందించారు. తాము మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలోనే ముందుకు వెళుతున్నామని, దీనివల్ల ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. నిర్వహణ బాధ్యతలు పూర్తిగా ప్రభుత్వానివే ఉంటాయని, వైద్య విద్యార్థులకు గానీ, రోగులకు గానీ ఎలాంటి ఇబ్బంది రానివ్వబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎవరు బెదిరించినా భయపడే పరిస్థితి లేదని, ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైసీపీ అధినేత జగన్ పై మండిపడ్డారు. మెడికల్ కాలేజీలు నిర్మించకుండానే, అన్నీ పూర్తి చేశామని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, ప్రభుత్వ విధానాలపై స్పష్టత ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనను విమర్శిస్తూనే, తమ హయాంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు గుర్తుచేశారు. "ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో ఎనిమిదేళ్లు కరవు ఉండేది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాను మేం అభివృద్ధి చేసి చూపించాం. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడం, హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం వల్లే ఇవాళ ఆ జిల్లా జీఎస్‌డీపీలో గోదావరి జిల్లాలను మించిపోయింది" అని వివరించారు. కేవలం వృథాగా పోయే నీటిని మాత్రమే బనకచర్ల కాలువలకు వినియోగిస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

## తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కళ్యాణ్ అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు- చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# మూడు రాజధానులు కాదు.. వికేంద్రీకరణ అన్నాం

## రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల

అమరావాతి **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని డీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకోని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది.. తూర్పు బైపాస్ కూడా అందుబాటు-లోకి వస్తుంది.. దగ్గరలోనే బందరు పోర్టు కూడా ఉంది.. ఇటువైపు అయితే త్వరగా ఒక మహానగరం రెడీ అవుతుందన్నారు సజ్జల.. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పూలింగ్ అంటున్నారు.. చంద్రబాబు లాండ్ పూలింగ్ అంటే అనుమానాలు వస్తున్నాయన్నారు సజ్జల.. లక్షల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు.. రాజధాని కంటిన్యూ చేయడం చంద్రబాబు చేతిలోనే ఉందన్నారు.. రాజధాని పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఆలోచనలు రావు.. రాజధాని కాకపోయినా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అన్నారు వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి..

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

**సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.
చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే



రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.





# లిక్కర్ కేసుతో సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)
అప్పటి నుంచి కోర్టుకు తీసుకొచ్చిన ప్రతీసారి.. ఏదో హల్ చల్ చేస్తూ వస్తున్నారు.. అయితే, తాను ఏ తప్పు చేయకపోయినా కేసు నమోదు చేసి జైల్లో పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. మీడియాలో కూడా ఇష్ట రీతిన అసత్య వార్తలు రాస్తున్నారని.. వారిపై న్యాయపోరాటం చేస్తానన్నారు చెవిరెడ్డి.. తానెప్పుడూ మద్యం వ్యాపారం చేయలేదని.. మద్యం నుంచి ఒక్క రూపాయి ఆదాయం కూడా ఆశించలేదని.. ప్రమాణానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.. మనసా వాచా కర్మణా లిక్కర్ జోలికి ఎప్పుడు పోలేదు.. లిక్కర్ కేసుతో నాకు సంబంధం లేదని పేర్కొన్నారు. నేను ఏడో తరగతి చదివేటప్పుడే మా నాన్న తాగుడు వల్ల మా అమ్మ ఆత్మహత్య చేసుకుంది.. ఇదే తాగుడు వళ్ల మా నాన్న చనిపోయాడు.. తాడుగుతోనే మా తమ్ముడు చనిపోయాడు.. దాంతో.. నేను లిక్కర్‌ను ద్వేషిస్తాను.. లిక్కర్ జోలికి పోను అన్నారు చెవిరెడ్డి.. చిన్నప్పటి నుంచి ఇది ఉద్దేశంతో ఉన్నాను.. లిక్కర్ ని ద్వేషించే నన్ను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం నాకు బాధేసింన్నారు.. పత్రికల్లో విచక్షణారహితంగా అసత్యాలు రాస్తున్నారు..10 శాతం తప్పు చేస్తే 90 శాతం యాడ్ చేయండి.. కానీ, 100 శాతం యాడ్ చేయొద్దు అని సూచించారు.. మనసుకు బాధ వేస్తుంది.. అరెస్టు చేసినందుకు బాధ లేదు.. లిక్కర్ కేసులో అరెస్ట్ చేసినందుకు బాదేస్తుందన్నారు.. 13 ఏళ్లుగా వేద పాఠశాల నడుపుతున్న.. 160 మంది పిల్లలు చదువుతున్నారు. తాగుడు వ్యాపారం చేస్తే నైతికగా హక్కు కోల్పోతాం.. ఇది ధర్మం కూడా కాదన్నారు. ప్రతి మనిషి బతకాలంటే వ్యాపారం చేయాలి. నేను వ్యాపారం చేసుకుంటు-న్నాను.. లిక్కర్ తో సంబంధం ఉండి.. పెట్టు-బడి పెట్టినా.. ఆస్తులు అటాచ్‌మెంట్ కాదు స్వాధీనం చేసుకోండి అని సవాల్ చేశారు.. కానీ, లిక్కర్ తో సంబంధం లేకుండా మా వ్యాపారం మీద, మా కొడుకు మీద పడుతున్నారు.. ఇది న్యాయం కాదు.. దేవుడు ఉన్నాడు అన్నారు.. అయితే, ఏ తప్పు చేయకుండా నేను శిక్ష అనుభవిస్తున్నాను అన్నారు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి..

# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

అమరావతి **సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంతమైంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకొనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు- కొన్ని చోట్ల హద్దులు మార్చే అవకాశం ఉందని సమాచారం. వైస్సార్సీపీ హాయాంలో పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉందని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలెం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది. అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

# 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డియంలు, డిఎస్ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్దేశిరచారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాలో ధాన్యం మార్కెటు-÷-క వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025-26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు.
??అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీ-లను ఆ÷-లనైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందించిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆ÷-లనైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్సైట్లు- మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా డియం గణేశ్ కుమార్, ఏలూరు జిల్లా డియం పిఎస్ఆర్ మూర్తి ఆయా జిల్లాలలో 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణకు చేపట్టిన చర్యలను మంత్రి నాదెండ్లకి వివరించారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)
గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

# ఆదివాసి తోటి జాతి రాష్ట్ర కో కన్వీనర్ల సమావేశం

**కోరుట్ల పట్టణం, సెప్టెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఆదివాసి తోటి తెగ పివిటిజి రాష్ట్ర అని చెందిన అన్ని జిల్లాల నుండి ఎంపిక కాబడిన రాష్ట్ర కో కన్వీనర్ లు సమావేశం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కామ్రేడ్ ప్రభాకర్ స్మారక భవన్ సిపిఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆదివాసి తోటి రాష్ట్ర కోకన్వీనర్ కురసంగ వేణు అన్నారు. రాష్ట్రవ్యాప్త తోటి జాతి రాష్ట్ర కమిటీ నిర్మాణానికై రాష్ట్ర కన్వీనర్ ఆత్రం కమల్ మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు, రాష్ట్ర ముఖ్య సలహా మండలి సభ్యులు ఈ కార్యక్రమానికి దశా దిశా నిర్దేశిత జరగనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. దాదాపు ఆదివాసి తోటి జాతి పివిటీజీ జాతి బిడ్డలైన విద్యావంతులు, మేధావులు, సలహా మండలి సభ్యులు కన్వీనర్స్ లిమిటెడ్ పర్సన్స్ పాల్గొన్నట్లు కోరుట్ల కిలా సాక్షిగా ఉద్యమాల భావాజాల గడ్డ కామ్రేడ్ సి.ప్రభాకర్ స్మారక భవన్ లో స్ఫూర్తిదాయక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది ఎలాంటి రాజకీయాలకతీతంగా ఒక జాతి సంక్షేమాన్ని ఉద్దేశించి మాత్రమే జరగనున్నట్లు అన్నారు. 30 నుండి 35 ముఖ్యులు మాత్రమే పాల్గొంటారని, ఈ సంకల్ప సభ రాష్ట్ర తొలి జాతి సదస్సు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ ఎంపిక చేయబడటంలో ఉంటుందన్నారు.



# గుండెపోటుతో తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి







వైసిపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం (క్రైమ్), సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం మధ్యాహ్నం ఆయన తుది శ్వాస విడిచారు. కణంపల్లి చిరంజీవి రెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.రామచంద్ర నగర్ లోని ఆయన స్వగృహంలో కార్యకర్తల సందర్శనార్థం భౌతిక కాయాన్ని ఉంచారు.పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీ పార్టీలో ఆయన ఎన్నో పోరాటాలు చేశారు. భాస్కర్ రెడ్డి మృతి పై జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, చవ్వ రాజశేఖర్ రెడ్డి, తలారి రంగయ్య, కోలుకొండ నాగేంద్ర, బోయగిరిజమ్మ, బోయ కృష్ణమూర్తి, బుక్కచెర్ల నల్లపరెడ్డి, ఎర్రి స్వామి రెడ్డి, కొత్తపల్లి బాలకృష్ణారెడ్డి, జిసి నరసింహులు,తోపుదుర్తి నాగరాజు, శిక్షావలి వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నీటి మడుగులా .. జడ్పీ కార్యాలయ ఆవరణం

**అనంతపురం (జడ్పీ), సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ ఆవరణం చిన్న వర్షాలకే నీటి కుంటను తలపిస్తోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఆవరణం కిటకిటలాడుతూ ఉంటుంది.వర్షాకాలంలో నీరంతా రోడ్లపై నిలవడం వల్ల రాకపోకలు సాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్య కార్యాలయ వెనుక భాగంలో వర్షపునీరు బయటికి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో మడుగలను తలపిస్తోంది. వాహనాలు వెళ్లేటప్పుడు పాదాచారులపై వర్షపు నీరు జల్లులా పడుతోంది.దుస్తులన్నీ పాడవు తున్నాయి. ఒకవైపు సిమెంట్ రోడ్డు మరోవైపు దారు రోడ్డు ఉన్నందున మధ్యలో మీరు వెళ్లడానికి దారి లేక అక్కడే నిలబడుతోంది. ఆడిట్ ఆఫీస్,డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, డీపీ ఆర్సీ కార్యాలయం, క్యాంటీన్ మొదలైనవి అక్కడే ఉన్నాయి.ఆయా కార్యాలయాలలో పనిచేసే సిబ్బంది తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ఇటీవలే జిల్లా పరిషత్ అతిథి గృహాలకు లక్షలు ఖర్చుపెట్టి మరమ్మత్తులు చేయించారు. అయితే వర్షపు నీరు నిలిచినా నీటి కుంటను తలపిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.



# తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**
వైకాపా సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అకాల మరణంతో ఎంతో ఆత్మీయంగా ఉన్న ఆయన్ని కోల్పోవడం అన్ని వర్గాలకు లోటుగా ఉంది. పేద ధనిక అని తేడా లేకుండా అన్ని వర్గాల శుభకార్యాలకు హాజరవుతూ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మెలిగే వారు. అనేక మండలాల్లో అభిమానులు, ఆత్మీయులు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తి అకస్మాత్తుగా మరణించడాన్ని అందరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన తండ్రి తోగుదుర్తి రామచంద్రారెడ్డి కూడేరు సమితి ప్రెసిడెంట్ గా పనిచేసిఅనేక మండలాల్లో అభిమానాన్ని చూరగొన్నారు.ప్రజా నాయకుడుగా వెలిగిన రామచంద్రారెడ్డి కుమారుడిగా భాస్కర్ రెడ్డి కూడా తండ్రి బాటలోనే పయనించి ఆదరాభిమానాలు సంపాదించుకున్నారు. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండేవారు. కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలా ఉండేవారు. వైకాపా ఆవిర్భావంతో కాంగ్రెస్ నుంచి ఆ పార్టీలోకి వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో ఆయనకు విడదీయరానే బంధం ఉండేది. రాప్తాడు నియోజకవర్గంలో వైకాపా బలోపేతానికి విశేష కృషి చేసి కార్యకర్తలను వెన్ను తట్టి ప్రోత్సహించారు. గత కొంతకాలంగా క్రియాశీలక రాజకీయాలను పక్కనపెట్టి వ్యవసాయ రంగం పై దృష్టిపెట్టారు. అందులో



భాగంగానే శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ తోటలో ఆయన గుండెపోటుతో ప్రాణాలు పోవడం అందరిని కలచి వేసింది. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించడానికి తండోపతండాలుగా అభిమానులు తరలివచ్చారు. ఎంతోమంది ఆయన మరణాన్ని తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన భార్య కవితమ్మను ఓదార్చి ధైర్యం పోశారు.

# ద్విచక్ర వాహనాలు దొంగలించే నిందితుడు అరెస్టు.

**కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్. -రూ.16 లక్షల విలువ చేసే 32 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 12)**
16 లక్షల విలువ చేసే 32 ద్విచక్ర వాహనాలు దొంగలించిన నిందితున్ని కర్నూలు రెండవ పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.
ఈ సంధర్భంగా కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, ఎస్సైలు సతీష్, మల్లికార్జున తో కలిసి కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ లో నిందితుని వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.
ఈ సంధర్భంగా కర్నూలు డిఎస్పీ గారు మాట్లాడుతూ.
కర్నూలు పట్టణంలోని భూపాల్ కాంప్లెక్స్ దగ్గర ఒక బైక్ దొంగలించారని కర్నూలు, లక్ష్మీనగర్ కు చెందిన నిరంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారన్నారు.
కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజ రావు , ఎస్సైలు, పోలీసు కానిస్టేబుల్స్ రవి కుమార్, శ్రీనివాసులు, మహేంద్రలు కలిసి ఒక స్పెషల్ టీమ్ గా ఏర్పడి నిందితున్ని పట్టుకోవడాని చర్యలు చేపట్టారన్నారు.
రాబడిన సమాచారం మేరకు కర్నూలు- సుంకేశుల రోడ్డు లో ఉన్న రెండు వాగుల వద్ద ఈ రోజు తెలంగాణ రాష్ట్రం, గద్వాల పట్టణం, దౌడురాళ్ళ కాలనీకి చెందిన తెలుగు జయంత్ ఏజస్వంత్ ను అరెస్టు చేసి, అతని నుండి 32 బైక్



(హెూండాషైన్ , హీరో హెూండా, యూనికార్న్ ) లను రికవరీ చేయడం జరిగిందన్నారు.
వీటి విలువ రూ. 16 లక్షల వరకు ఉంటుందన్నారు.
రికవరీ చేసిన బైక్ లు పలు పోలీసుస్టేషన్ పరిధులలో కూడా బైక్ దొంగతనాల పై కేసులు నమోదు అయినావన్నారు.
ఆయా పోలీసుస్టేషన్ లకు రికవరి చేసిన బైక్ ల గురించిన సమాచారం అందిస్తామన్నారు.
వాహనం ఇంజిన్ నెంబర్, బైక్ చాస్ నెంబర్ ద్వారా సంబధించిన బైక్ యజమానులకు బైక్ లు అప్పగిస్తామన్నారు.
కర్నూలు టౌన్ లోని పలు జంక్షన్స్ , హాస్పిటల్స్ , రాత్రి ఇళ్ళ దగ్గర పార్కింగ్ చేసిన బైక్ లను నిందితుడు దొంగలించినట్లు గుర్తించామన్నారు.
పలు పోలీస్టేషన్ పరిధులలో దొంగలించిన బైక్ లను కూడా రికవరీ చేయడం కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజ రావు ని, టు టౌన్ సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు.
రికవరీ చేసిన బైక్ లను ఆయా పోలీసుస్టేషన్ లలో నమోదైన బైక్ దొంగతనాల కేసుల ఆధారంగా వాటిని పంపించి డిస్పోజబుల్ చేయడం జరుగుతుందన్నారు.
సిసి కెమెరాల సహాయంతో ఈ కేసులను సులువుగా చేధించడానికి వీలయిందన్నారు.
బైక్ లు రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారన్నారు. నిందితుని నేపథ్యం
నిందితుడు బైక్ ర్యాపిడో బుకింగ్ లో పని చేస్తూ ఉండేవాడు.
ఈ బైక్ లను ఎక్కువగా కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలలో దొంగలించాడు. సులువుగా డబ్బులు సంపదించాలని మోటార్ బైక్ లను దొంగిలించడం వాటిని రూ. 10 వేలు, రూ. 5 వేలకు అమ్మడం చేస్తూ ఉండేవాడు.
వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉండేవాడు.

# మా ప్రాణాలను కాపాడిన దేవుడు నారా లోకేష్

**ఆయన రుణం మేము ఎప్పటికీ తీర్చుకోలేము.. బాధితులు**

**మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దగ్గుపాటి, బాధితులు**

**నేపాల్ నుంచి అనంతపురం చేరుకున్న వారిని ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ**

**అనంతపురం (క్రైమ్), సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఎక్కడ విపత్తులు వచ్చినా వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నేపాల్ లో చిక్కుకుపోయి.. సురక్షితంగా అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళ దంపతులను ఆయన పరామర్శించారు. ఈనెల 4న అనంతపురంకి చెందిన మల్లికార్జున, శశికళ దైవదర్శనం కోసం నేపాల్ వెళ్లారు. అయితే అక్కడ అల్లర్లలో చిక్కుకుపోయి భయంతో బిక్కు బిక్కు మంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీకి చెందిన అందర్నీ నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో తీసుకొచ్చారు. అనంతరం వారికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి స్వస్థలాలకు చేర్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పరామర్శించారు. వారికి మిఠాయిలు తినిపించారు. వారు కూడా సంతోషంగా ఎమ్మెల్యేకి మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మా ప్రాణాలను కాపాడిన దేవుడు నారా లోకేష్ అని బాధితులు కొనియాడారు. ఆయన రుణం మేమెప్పటికీ తీర్చుకోలేమని కన్నీరుగా విలపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బాధితులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసలు బ్రతుకుతామా లేదా అన్న



పరిస్థితి నుంచి
మంత్రి నారా లోకేష్ చొరవతో తామంతా ప్రాణాలతో ఇంటికి చేరుకున్నామని బాధితులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కర్నూలులో వరదలు వచ్చినప్పుడు, విజయవాడలో బుడమేరు వంక పొంగి పొర్లినప్పుడు, హుదూద్ తుఫాను వంటి విపత్కర సమయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి యంత్రాంగాన్ని మొత్తం కదిలించి.. బాధితులకు సాయం చేసి.. విపత్తు నుంచి బయటపడేలా వ్యవహరించారన్నారు. గతంలో వరదలు వచ్చినా, విపత్తులు వచ్చినా జగన్మోహన్ రెడ్డి కాలు కూడా బయటపెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వయసులో కూడా ప్రజల మధ్యనే ఉంటూ బాధితులకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఇప్పుడు అదే బాటలో మంత్రి నారా లోకేష్ పయనిస్తున్నారన్నారు. అనంతపురంలో ఎన్డీఏ పాలనలో తొలి అతి బహిరంగ పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నప్పటికీ నేపాల్ అల్లర్ల నేపథ్యంలో తెలుగువారి కోసం ఆయన ఆ సభకు కూడా హాజరు కాలేదన్నారు. ప్రత్యేకంగా ఆర్టిజిఎస్ సెంటర్ ఏర్పాటు చేసి నలుగురు మంత్రులతో అనునిత్యం పర్యవేక్షణ చేసి నేపాల్ ప్రభుత్వంతో మాట్లాడి అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారి కోసం సైతం తామున్నామంటూ ఒక ప్రత్యేక విమానం ద్వారా మొత్తం 225 మందిని స్వస్థలాలకు తీసుకొచ్చారన్నారు.





ఇందులో రాయలసీమ వారు 40 మంది ఉండగా.. అనంతపురం జిల్లాకు చెందినవారు 14 మంది ఉన్నారన్నారు. ఇటీవల గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని కూడా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని మన దేశానికి తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ఇద్దర్ని సురక్షితంగా తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, రూరల్ సర్పంచ్ ఉదయ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎంపీటీసీ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు అట్టర్ ప్లాప్

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం ఆర్భాటాలు చేస్తుందని అయితే అట్టర్ ప్లాప్ అయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి బిసన్న, లు విమర్శించారు శుక్రవారం నాడు ఓర్వకల్లు మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రామేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో భారీ సభకు కర్నూలు జిల్లా నుండి కూడా బస్సులలో ప్రజలను సమీకరించి కూటమి నాయకులు ఒకరికి ఒకరు పొగుడుకోవడం తప్ప ఈ సభ వల్ల నిరుద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదని వారు విమర్శించారు సూపర్ హిట్ ఏ విధంగా అయ్యిందో ప్రజలకు కూటమి నాయకులు వివరించాలని శ్రీనివాసులు, బిషన్న లు డిమాండ్ చేశారు ఎన్నికలకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను



అడ్డుకుంటామని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తూ ఉంటే అడ్డుకోలేకపోవడమేనా సూపర్ హిట్టా విభజన హామీల లో భాగమైన కడప స్టీల్ ప్లాంట్ సాధించలేకపోవడమే సూపర్ హిట్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 30 వేల భర్తీ చెయ్యకపోవడం సూపర్ హిట్ నిరుద్యోగ భృతి నెలకు 3 వేల రూపాయల హామీని అమలు చేయకపోవడం సూపర్ హిట్ ఓర్వకల్లులో పారిశ్రామిక హబ్బు లో స్థానిక యువతకు ఉద్యోగం అవకాశాలు కల్పించక పొవ్వడం సూపర్ హిట్ అని వారు ప్రశ్నించారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర వ్యాప్తిగా నిరుద్యోగ లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన విజయవాడలో నిరుద్యోగుల ఆవేదన సదస్సు నిర్వహించడం జరుగుతుందకు ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, యువకులు సమస్యల పైన చర్చించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం సమరశీల పోరాటాలు సాగించడానికి వేదిక కానుందని ఈ సధస్సు కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతీ యువకులు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ రమేష్ సహాయ కార్యదర్శి సుధాకర్, ఏఐవైఎఫ్ మండల నాయకులు శ్రీకాంత్ కళాకార్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ లో ఆకట్టుకోనున్న ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్







**అనంతపురం (ఫోటోగ్రఫీ), సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
హైదరాబాద్ లో ఈనెల 19.20.21 న జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ లో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొనాలని అనంతపురం డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఫోటోగ్రాఫర్లు పాల్గొని హైదరాబాదులోని ట్రేడ్ ఎక్స్పో ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ ను తిలకించాలని వారు కోరారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకొని, ఫోటోగ్రఫీ రంగంలో గొప్పగా రాణించాలని వారు కోరారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ సభ్యులు సీనియర్ అచ్యుత వీర గోవిందా , కె జయచంద్ర, హర్ష ,సోనీ స్టూడియో జిలాన్ ,బాబా, రఫీ ల్యాబ్ ఓనర్స్ ఫోటోగ్రాఫర్ల అనుబంధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని శుక్రవారం క్లాక్ టవర్ వద్దనున్న మునిసిపల్ కాంప్లెక్స్ లో డాగురె ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరంట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను డాగురె ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న హైదరాబాదులో ఈనెలలో 19, 20,21 న నిర్వహించే ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ గొప్ప ప్రారంభం కానున్న సందర్భంలో ట్రేడ్ ఎక్స్పోలో అనంతపురం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొని అధునాతన టెక్నాలజీని ఉపయోగపడే ఎగ్జిబిషన్ తిలకించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఫోటోగ్రఫీ పరికరాల సైతం ట్రేడ్ ఎక్స్పోలో అతి తక్కువ ధరలకు దొరకడమే కాక.. అధునాతన టెక్నాలజీ అందుబాటులోనున్న ఎలక్ట్రానిక్ పరికరాలు సులువుగా అతి తక్కువ ధరలకే ఆ ఎక్స్పోలో దొరుకుతాయి. ఫోటోగ్రఫీ రంగంలో రాణించాలంటే అధునాతన పరికరాలను ఉపయోగించడంలో ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్లు ముందు ఉండాలి. కావున ఈనెలలో జరిగే అతిపెద్ద ట్రేడ్ ఎక్స్పోలో అనంతపురం జిల్లా ఫోటోగ్రాఫర్లు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, వివిధ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లీడర్లు , వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో 100 పడకల ఆసుపత్రి విస్తరణకు శంకుస్థాపన

## భారీగా హాజరైన ప్రజలు - అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్





**నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 100 పడకల విస్తరణ పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "హాస్పిటల్ విస్తరణ పనులను శరవేగంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రారంభోత్సవం జరపాలని సంకల్పించాం" అన్నారు. ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ, "నందిగామ అభివృద్ధికి సౌమ్య నిరంతరం కృషి చేస్తున్నారు. ఆసుపత్రి అభివృద్ధిలో ఆమె పాత్ర విశేషం" అన్నారు. విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "1998లో స్వర్గీయ దేవినేని వెంకటరమణ దూరదృష్టితో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయింది. ఈ రోజు మళ్లీ ప్రారంభించడం ఎంతో సంతోషకరం" అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, స్థానిక నేతలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆసుపత్రి విస్తరణ పనులు పూర్తి అయితే స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## జగ్గయ్యపేట ప్రజల కోసం చివరి శ్వాస వరకు సేవ చేస్తా - నెట్టెం రఘురాం




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "గత 40 ఏళ్లుగా జగ్గయ్యపేట ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాను. ఎన్టీ రామారావు నుండి చంద్రబాబు నాయుడు వరకు నా వంతు సేవలు అందించాను. ఇకపై కూడా నా చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటాను. ముఖ్యమంత్రి దయవల్ల నాకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవి లభించింది. రైతులకు సకాలంలో రుణాలు అందించడమే నా ప్రధాన లక్ష్యం. ఈరోజు మాత్రమే సొసైటీల ద్వారా రైతులకు రూ. 12 కోట్లు మంజూరు చేశాం" అని నెట్టెం రఘురాం అన్నారు. ఈ సభలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ
"నెట్టెం రఘురాం రైతులకు పెద్ద అండగా నిలుస్తున్నారు. కేడీసీసీ బ్యాంక్ ద్వారా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు రావాలి. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తో కలిసి వేదాద్రి ఎత్తిపోతల, ముక్త్యాల, పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల అభివృద్ధికి కృషి చేస్తున్నాము. పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఎంపీ నిధులు కేటాయించాం. జగ్గయ్యపేటకు డిఫెన్స్ క్లస్టర్ రాబోవడం శుభ సూచకం" అని అన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ "నెట్టెం రఘురాంతో కలిసి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం. ఎంపీ తో కలిసి మౌలిక వసతులు సాధించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం" అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ "దశాబ్దం తర్వాత జగ్గయ్యపేట లో సభలో పాల్గొనడం ఆనందం గా ఉంది. నా వంతు సహకారం అందిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% అధ్యక్షులు, మండల టిడిపి అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రైతులు, అభిమానులు, బ్యాంక్ %డ% సొసైటీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు పడిగాపులు




**చౌడేపల్లి సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ అన్నారు పెద్దలు అయితే ఈ మాటగా తూతూ మంత్రంగా పనిచేస్తుంది. గాని నిజానికి ఒక రైతు కూడా బాగుపడిన దాఖలా లేదు. ఈ నేపథ్యంలో యూరియా సరఫరా తక్కువగా ఉండడంతో రైతులు ఉదయం నుండి సాయంకాలం ఆరు గంటల వరకు క్యూకట్టి కట్టి అలసి పోయారు. గత గత వారంలో సుమారు 81 టన్నుల యూరియా మండలానికి వచ్చింది. అది మొత్తం అయిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా యూరియా తెప్పిస్తామని వ్యవసాయాధికారి మోహన్ తెలియజేశారు. అందుకోసరమే మండలానికి యూరియా తెప్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఐతే మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయ ఆవరణం లో, పుడమి ఫర్టిలైజర్ వద్ద, గ్రోమోర్ ఫర్టిలైజర్ వద్ద రైతులు ఉదయం ఏడుగంటల నురుఘడి పడిగాపులు గాసారు. ఉదయం నుండి తిండినీళ్ళు లేక అవస్థలు పడ్డారు. ఎన్ని అవస్థలు పడినా కనీసం ఒకటైనా యూరియా మూట దొరికినదని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఐతే వ్యవసాయ కార్యాలయం వద్ద సాయంత్రం ఆరున్నర గంటలైనా క్యూలైన్లు తగ్గలేదు. కావున సంబంధిత అధికారులు వెంటనే మండల స్థాయిలో యూరియా ను స్టాకు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని రైతులు అన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు



**చౌడేపల్లి సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్ :**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం కు శుక్రవారం చిత్తూరు జిల్లా ఐరాల మండలం జంగాలపల్లి నుండి భక్తులు వివిధ వాహనాల్లో వచ్చారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం తీరుగు ప్రయాణంలో కుమార్ అనే వ్యక్తి కొలింపల్లి క్రాస్ వద్దగల స్పీడ్ బ్రేకర్ పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో కుమార్ అనే వ్యక్తి గాయాల పాలుఅయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, పాదచాలను భయభ్రాంతులకు గురి చేస్తూ ద్విచక్ర వాహనం నడిపాడని వారు తెలియజేశారు. అందరూ చూస్తుండగానే స్పీడ్ బ్రేకర్ పైన స్పీడ్ గా వెళ్ళి బోల్తా పడ్డాడని వారు తెలియజేశారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అతని బంధువులకు సమాచారం అందించి అతనిని చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అతనిని చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.

## జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారమే జాప్ ధ్యేయం..



**పుంగనూరు ప్రతినిధి సెప్టెంబర్ 12 చౌడేపల్లి న్యూస్ :**చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం లోని జర్నలిస్ట్ ల సమస్య లను పరిష్కారం మే ద్యేయం గా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్( జాప్ ) పనిచేస్తుంది. ఈ క్రమంలో పుంగనూరు నియోజకవర్గం నకు జాప్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గా సాల్వరాజ్ సతీష్ కుమార్ రాజు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల,లక్ష్మణ్ ఆదేశాల పుంగనూరు కు ప్రధాన కార్యదర్శి. రెడ్డెప్ప (సూర్య ) ట్రెజరర్ గా కృష్ణ మూర్తి ( సివిఆర్ ) లను రవితేజ,లక్ష్మి పతి నెత్రుత్వం లో జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు జాన్ బాబు,ఫిరోజ్ బాషా ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాల్వరాజు సతీష్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారమే దెయంగా జాప్ పనిచేస్తుందని యూనియన్ లో నియోజకవర్గ జర్నలిస్ట్ లకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ జర్నలిస్ట్ ల సమస్యల ను ఎప్పటికప్పుడు యూనియన్ ద్రుష్టి కి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అధ్యక్షులు గా మరింత భాద్యత పెరిగిందని మీడియాముకంగా తెలియజేసారు. మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు మమ్మల్ని ఏంతో అభిమానించే వారని యూనియన్ కి సహాయ సహకారాలు అందిచాలని కోరారు. ప్రస్తుతం నియోజకవర్గం లోని అన్ని మండలాల జర్నలిస్ట్ లతో మమేకమై మా జాప్ యూనియన్ పనిచేస్తుందని, అలాగే త్వరలో మండల స్థాయి జర్నలిస్ట్ లందరితో కలసి నియోజకవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో పుంగనూరు జర్నలిస్ట్ లు సుబ్రహ్మణ్యం,విజయ్,బాలకృష్ణ,లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "139 మంది లబ్ధిదారులకు రూ.66 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు"



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గంలో 139 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ. 66 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో పట్టణానికి చెందిన 29 మందికి రూ. 15.56 లక్షల చెక్కులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతో కలిసి అందజేశారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## నందిగామలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముద్దుకూరి సాయిబాబుకు ఘన సత్కారం

### డా.మొండితోకజగన్మోహనరావు శుభాకాంక్షలు

### - పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన ముద్దుకూరి సాయిబాబు ను నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు డా. మొండితోక జగన్మోహనరావు పాల్గొని, సాయిబాబు కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన సాయశక్తులన్ని వినియోగించి కృషి చేయాలని ఆయన్నీ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్ :**
మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

## చౌడేపల్లి లోని గ్రామ ఖండం సరిహద్దులను సర్వే చేసిన అధికారులు



**చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబరు 12 రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వ ఆదేశానుసారం, జిల్లా పంచాయతీ అధికారి వారి యొక్క ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలంలోని చౌడేపల్లి గ్రామపంచాయతీ నందు గల గ్రామ ఖండం యొక్క సరిహద్దులను సర్వే చేసి గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. జాకీర్ హుస్సేన్, సర్వేయర్లు మురళీకృష్ణ, చంద్రశేఖర్ మరియు పంచాయతీ సిబ్బంది కె. రామకృష్ణయ్య, భాస్కర, శ్యామ్ చందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..




**కాకినాడజిల్లా సెప్టెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాలపై జాయింట్ కలెక్టర్లతో సమీక్షించేందుకు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి మనోహర్ కు జేసీ రాహుల్ మీనా, ఆర్డీవో ఎస్ మల్లి ఇతర జిల్లా అధికారుల మంత్రి మనోహర్ కు సాధర స్వాగతం పలికారు.

## నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

### తెలుగువారి కోసం ఆపదలో అండగా నిలిచిన లోకేష్

### - జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాతయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలా లకు తీసుకురావడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషించారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. అనంతపురం పర్యట నను రద్దు చేసుకుని హుటా హుటిన సచివాలయానికి చేరుకున్న లోకేష్ రియల్టైం గవర్నెన్స్ వార్ రూమ్ ద్వారా సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితులకు ఆహారం, వసతి సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఆపద వచ్చినా తెలుగువారికి అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని ఎమ్మెల్యే అన్నారు.

## ఆర్ఎంపీల పై క్రిమినల్ కేసుల నమోదుకు వెనుకాడం

### - జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్) : -** నంద్యాల జిల్లాలో కొందరు ఆర్ఎంపి వైద్యులు అవగాహన రాహిత్యంతో విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ వినియోగించడం వంటి చర్యలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అలాంటి ఆర్.ఎం.పి వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. ఇటీవల బండి ఆత్మకూరు మండలం, సంత జుటూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడైన పరశురాం భోజనం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి మూడు రోజుల క్రితం వద్ద చికిత్స పేరుతో అధిక మోతాదులో ఇంజక్షన్లు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికుల నుండి ఫిర్యాదులు రావడంతో ఆయన శుక్రవారం స్పందించారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఆర్ఎంపి అనే వ్యవస్థ అసలే లేదు. వారిని డాక్టర్లుగా పరిగణించలేం. వారు కేవలం ప్రథమ చికిత్స కేంద్రం (ఫస్ట్ ఎయిడ్ సెంటర్) పేరుతో మాత్రమే పరిమిత సేవలు అందించాలన్నారు. అయితే ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్, యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటివి వాడటం పూర్తిగా నిషేధం మన్నారు. నిబంధనలను ఉల్లంఘించి వైద్యం చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.
సంత జుటూరులో జరిగిన ఈ ఘటనపై ఇప్పటికే విచారణ చేపట్టిన అధికార బృందం రిపోర్టు తయారు చేస్తుందని తెలిపారు. రిపోర్టు అందిన వెంటనే సంబంధిత ఆర్.ఎం.పి పై చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆర్.ఎం.పీలు విధి నిర్వాహణలో తప్పులు చేస్తే వారి కేంద్రాలను సీజ్ చేసి, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. గతంలోనూ నందికొట్కూరు, కర్నూలు, నంద్యాల పట్టణాల్లో ఆర్.ఎం.పీలను అరెస్టు చేసిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే ప్రజలు కూడ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అర్హత లేని వ్యక్తుల దగ్గర చికిత్స చేయించుకోవద్దనీ తెలిపారు. అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రులు లేదా గుర్తింపు పొందిన వైద్యులను మాత్రమే సంప్రదించాలనీ కోరారు. అవగాహన లేని ఆర్ఎంపీల వద్ద చికిత్స చేయించుకుంటే డబ్బులు వృధాతో పాటు ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదన్నారు. అలాంటి హానికరమైన వైద్యంతో జాగ్రత్తపడాలి అని అన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

# బీసీల ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని వినతి

**కాకినాడ, సెప్టెంబర్ 12: ( రిపబ్లిక్ న్యూస్)** బీసీలకు ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ నేతృత్వంలో వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి రామ్మోహన్రావుకు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 34% అమలు చేయాలని అలాగే బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. భారతీయ మనువాద సమాజంలో అనాదిగా సామాజిక అణిచివేతకు, ఆర్థిక దోపిడీకి గురై అన్ని విధాల వెనక్కు నెట్టబడ్డ 139 బీసీ కులాలను ఆదుకోవాలని చెప్పారు. రజక, నాయి బ్రాహ్మణ వంట కులవృత్తులు, కుమ్మరి, కమ్మరి, గీత, నేత, చేనేత వంటి సామాజిక వృత్తులను బీసీలు చేస్తున్నారన్నారు. పెత్తందారీ వర్గాలు వారిని కులం, వృత్తి పేరుతో హేళంగా పిలుస్తున్నారు. అందువల్ల రక్షణ చట్టం అమలు చేస్తే చాలా వరకు వారిపై అవమానకరమైన



వ్యాఖ్యలు తగ్గుతాయన్నారు. జనాభా దామాషా మేరకు బీసీలలో రిజర్వేషన్ 33 శాతం కల్పిస్తామంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిందని ఆ తరహాలోనే వారికి రిజర్వేషన్ కల్పించాలని చెప్పారు. 33 శాతం చట్టసభల్లోనూ, 34 శాతం స్థానిక సంస్థల్లోనూ రిజర్వేషన్ చేస్తామని శాసనసభలో నిర్మాణం చేసి కేంద్రాన్ని పంపాలని రమణ రమణ చెప్పారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ నియమించి సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఆ మేరకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనివల్ల బీసీలకు ఆర్థిక పరిస్థితి మెరుగై వారి సాధికారికతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే రాజధానిలో మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే స్మృతివనం ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని పెంచాలని రమణ సూచించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బడే కృష్ణ, వంకా మాలతి, ఎం మోనా, వి దుర్గా మంగతాయారు, బత్తుల భవాని, మన్నే నాగేశ్వరరావు, డివివి కుమారస్వామి, పెండ్యాల ఏసుబాబు, పరిమి శ్రీనివాస్, మల్లిపూడి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులకు సన్మానం

## ప్రజా సమస్యల పరిష్కారమ్ లో నిరంతర సేవలు





**కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)** యు కొత్తపల్లి మండల సీనియర్ పాత్రికేయులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని మూడు దశాబ్దాలు పైబడి జర్నలిజంలో పనిచేస్తున్న మచ్చి కంటి మూర్తి( ఆంధ్రజ్యోతి) వెలుగుల ప్రసాద్( సాక్షి) చోడిశెట్టి సురేష్( ఆంధ్రప్రభ) లను ఉప్పాడలో ఘనంగా సన్మానించారు. మండల సమస్యలను ఎండగట్టడంలో ఈ ముగ్గురు పాత్రికేయు లు కీలక పాత్ర వహించారని వాసవి క్లబ్ సభ్యులు కొనియాడారు. అధికారులకు, ప్రజల మధ్య వారధిగా ఉంటూ కీలకమైన సమస్యలను ప్రచురించడంలో వీరి ముగ్గురు పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఉప్పాడ నంబర్ వన్ పాటశాల వికలాంగ విద్యార్థులకు టవల్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు దంగేటి దత్తాత్రేయ, సెక్రటరీ చెన్న విటల్ బాబు, ట్రెజరర్ కూరగాయల వెంకటరాజు, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు కూరగాయల రఘు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణకు పటిష్ట చర్యలు

## - కన్జర్వేటర్ బి.వి.ఏ కృష్ణమూర్తి

### బండి ఆత్మకూరులో నూతన అటవీ కార్యాలయం ప్రారంభం

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-** అటవీ సంరక్షణ కోసం పటిష్ట చర్యలు చేపట్టినట్లు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి బి.వి.ఏ కృష్ణ మూర్తి అన్నారు. మండల కేంద్రం బండి ఆత్మకూరులో అటవీ శాఖ నిధులు రూ 12.50 లక్షలతో నిర్మించిన నూతన రేంజ్ కార్యాలయాన్ని నంద్యాల డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనాతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభింపజేశారు. కాగా ప్రస్తుతం ఉన్న అటవీ కార్యాలయం 167కే నేషనల్ హైవే రహదారి విస్తరణలో కలిసిపోతుండడం వల్ల నూతన కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని అటవీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అటవీ అధికారి నాసిర్ ఝా, ఇతర రేంజ్ ఆఫీసర్లు ఉదయ దీప్, శ్రీనివాసులు, కాంట్రాక్టర్ అల్లే చెన్నారెడ్డి, ఆయన సోదరుడు అల్లే ఈశ్వర్ రెడ్డి, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజనం

**గుత్తి సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణం గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ మరియు గుమ్మనూరు నారాయణస్వామి భార్య త్రివేణి జ్ఞాపకార్థం. గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజన కార్యక్రమం శుక్రవారం గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చిప్పగిరి దేవేంద్ర నిర్వహించినారు ...ఈ కార్యక్రమానికి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లప్ప కోనంకి కృష్ణ నరసింహులు రాజేంద్ర లక్ష్మణరావు రంగా కిరణ్ రామంజి నరేష్ తిరుపాల్ మస్తన్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితుల మున్సిపల్ ఆఫీసు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు

**గుత్తి సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతా వరణ శాఖ సూచనల మేరకు బంగాళాఖాతంలో వాయుగుం డం ప్రభావం వలన రానున్న 2రో జుల్లో భారీ వర్షాల సూచలకు అ ను గుణంగా గుత్తి మున్సిపల్ ఆ ఫీసు యందు ప్రత్యేక హెల్ప్ లైన్ కౌంటర్ నెంబర్ 9100986901 ను ఏర్పాటు చేశామని మున్సిప ల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ ప్రకటన ద్వారా తెలియజేశా రు. ఈ సందర్భంగా కమీషనర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మున్సి పాలిటీ పరిధిలో శిథిలా వస్థకు చేరిన ఇండ్ల యందు మరి యు పడిపోయే స్థితిలో ఉన్న ఇం డ్ల యందు నివాసం ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల ని కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ హెల్ప్ లైన్ అవకాశాన్ని వర్షా భావ పరిస్థితులు ఎదుర్కొనే ప్ర జలు సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు.




# తమ్మడపల్లె గ్రామంలో ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన





**మహానంది సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):-** మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో కోలాటం నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. శుక్రవారం ఉదయం గంధం స్వామి జార్తులు సందర్భంగా పీర్లను గ్రామం పురవీధుల వెంట ఊరేగించారు. ఊరేగింపు వెంట గిద్దలూరు గుమ్మనిపల్లె చెందిన నందిని కోలాటం బృందం వారు ప్రదర్శించిన కోలాటం చూపరులను కట్టిపడేసింది. అనంతరం కోలాటం బృందం సభ్యులను గ్రామస్తులు అభినందించి,సత్కరించారు.

# విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టాలి

## - ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంగిమల్ల దేవి - బండి ఆత్మకూరు మండలంలో తనిఖీలు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-** విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట నారాయణ, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బందిని రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యురాలు గంగిమల్ల దేవి ఆదేశించారు. శుక్రవారం ఆమె బండి ఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరులో అంగన్వాడి సెంటర్, స్పెషల్ స్కూల్ తనిఖీ చేశారు. తర్వాత అదే గ్రామంలోని డీలర్ షాపును తనిఖీ చేసి అందులోని రికార్డులను పరిశీలించారు. తర్వాత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనంలో అందించే ఫోర్టు ఫైడ్ రైస్ పోషకాల గురించి విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులు పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేసే విధంగా అవగాహన కల్పించాలనీ ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ కు సూచించారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులకు అక్కడే మధ్యాహ్న భోజనం వండుతున్న క్రమంలో ఆమె వంట నిర్వాహకులతో మాట్లాడారు. ఎంతమంది విద్యార్థుల కోసం వంట చేస్తున్నారని ప్రశ్నించగా నిర్వాహకులు ఒక్కొక్కరు ఒక



రకంగా సమాధానమిచ్చారు. ఒకరు 26 మంది విద్యార్థులకు వంట చేస్తున్నామని చెప్పగా మరొకరు 68 మందికి చేస్తున్నామని చెప్పారు. అక్కడే ఉన్న ఒక అధికారి లేదు 121 మంది విద్యార్థులకు వంట చేస్తున్నారని రకరకాలుగా పొంతన లేని సమాధానం చెప్పారు. ఆ తర్వాత వచ్చిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట నారాయణను ఫుడ్ కమిషన్ సభ్యురాలు ఎంత మంది విద్యార్థుల కోసం వంట చేయిస్తున్నామని దీంతో ఆయన 134 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. కానీ అంతమంది విద్యార్థులకు సరిపడా ఆహారం ఇక్కడ వండటం లేదన్నారు. ఇక్కడ చూసిన ఆహారం క్వాంటిటీ ప్రకారం లేదన్నారు. ఈ క్రమంలో ఆమె ప్రిన్సిపల్ ని ప్రతి రోజుమెనూ పాటించడం లేదా




అని ప్రశ్నించారు. అలా పాటించినట్లయితే ప్రతిరోజు ఎంత మంది విద్యార్థులకు వంట చేస్తున్నారో మీకు తెలీదా అని ఆమె అడిగారు. ప్రతిరోజు విద్యార్థులకు సరిపడా నాణ్యమైన రుచికరమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిరోజు ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. ఆమె వెంట విద్యాశాఖ అధికారులు శంకర్ ప్రసాద్ ,వెంకటరామిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి, జిసిడిఓ సువర్చల ,ఏడి చౌడేశ్వరి, ఎండిఎం కోఆర్డినేటర్ అజ్మతుల్లా, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి తదితరులు ఉన్నారు.

# ఎంపిడిఓ కి వినతి పత్రం అందజేసిన గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది

**గుత్తి సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం వివిధ గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గుత్తి ఎంపిడిఓ కి వినతి పత్రం అందజేసిన సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని అభ్యర్థిస్తున్నాం. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని అభ్యర్థిస్తున్నాం. సమయపాలనలోని వత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని అభ్యర్థిస్తున్నాం. కొన్ని డిపార్ట్మెంట్ వారు ,కార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించడం, సెలవులు, పండుగలు, మరియు ఆదివారాలలో బలవంతపు విధులు చేయిస్తున్నాడు.”



గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రధాన సమస్యలులి నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి %ూూూ% ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలి. అన్నీ విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయాని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు స్టేషన్ సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధ విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25లక్షలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పై సమస్యల పై తీవ్ర మనోవేదనకు గురవుతూ ఆందోళన చెందున్న నేపథ్యంలో ఉద్యోగుల మనో కాంక్షలకు అనుగుణంగా ఈరోజు నుండి 15రోజుల్లోగా పరిష్కారం చూపగలరని అభ్యర్థిస్తున్నాం. సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక తరఫున ఉద్యోగుల నియమ నిబంధనలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం.

# మాసాన్ పల్లి గ్రామంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు’ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మాసాన్ పల్లి లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన రేషన్ కార్డు ప్రొసీడింగ్స్ లబ్దిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. గతంలో రేషన్ కార్డు మంజూరు అనేది కలగానే ఉండేది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి రజనీకాంత్, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు పార్టీ సీనియర్ నాయకులు మొదలైనవారు పాల్గొనడం జరిగింది

# జిల్లా ప్రజల ప్రేమ, అభిమానాలు మరువలేనివి

## ఆత్మీయ వీడ్కోలు సభలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

### జిల్లా అభివృద్ధికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు




**శ్రీ సత్య సాయి ప్రతినిధి,సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా ప్రజల ప్రేమ, అభిమానాలు మరువలేనివని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో ఉద్యానవనం, పరిశ్రమల ఏర్పాటు, జాతీయ రహదారులు, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధి అవకాశాలు పెరిగి, జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తన పదవీకాలంలో ప్రజల సహకారం, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మద్దతుతో అభివృద్ధి పనులను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లగలిగానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో పని చేయడం తమకు అదృష్టమని, విధి నిర్వహణలో పూర్తి సహకారం, ప్రోత్సాహం అందించారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధురా రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ టీఎస్ చేతన్ వద్ద పనిచేయడం ద్వారా ఎంతో నేర్చుకున్నానని, ఆయన మరికొంతకాలం జిల్లాలో కొనసాగి ఉంటే బాగుండేదని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు విశేషమైన సేవలు అందించిన కలెక్టర్ టీఎస్ చేతన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల వరకు పనిచేసి ఉంటే బాగుండేదని, అయితే ఉద్యోగుల బదిలీలు సహజమని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, మహేష్, ఇన్‌ఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణఖేడ్,నియోజకవర్గంలో,భూమి కొనుగోలులో మోసాలపై కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో, కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో భూమి కొనుగోలులో జరుగుతున్న మోసాలపై రైతులకు హెచ్చరిక జారీ చేశారు. కొంతమంది బ్రోకర్లు తక్కువ ధరకు భూములు ఇప్పిస్తామని నమ్మించి, అసలు భూమి కాకుండా వేరే భూముల పట్టా పాస్బుక్లు చూపించి మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రాజెక్టులలో మునిగిపోయే భూములను కూడా రోడ్డు పక్కన ఉన్న భూములుగా చిత్రీకరించి అమ్ముతున్నారని, అగ్రిమెంట్ల పేరుతో రైతుల నుండి డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ సమయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వివరించారు. గతంలో కల్హేర్, సిర్గాపూర్, కంగ్టిలలో ఇలాంటి మోసాలపై కేసులు నమోదయ్యాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేయండి... అని వినతిపత్రం






**మెట్టుపల్లి, సెప్టెంబర్ 12, రిపబ్లిక్ న్యూస్:-** మెట్పల్లి నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు రెవెన్యూ డివిజన్ మండల ఏర్పాటు చేశారు ఈ సందర్భంలో మెట్పల్లి గత చరిత్ర ఆధారంగా చేసుకుని మేము చేసిన ఉద్యమాలను పరిగణములోకి తీసుకొని ప్రభుత్వం 2017 సంవత్సరంలో మెట్పల్లిని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది మరింత పరిపాలన అందించడానికి ఆగస్టు 2019 సబ్ కలెక్టర్ కార్యాలయం గా అభివృద్ధి చేశారు కానీ ప్రస్తుతం మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం బోర్డును తొలగించి రెవెన్యూ డివిజన్ కార్యాలయంగా బోర్డును ఏర్పాటు చేశారు ఇట్టి విషయమై మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డును పునర్దించి మరియు మెట్పల్లిలో ఐఏఎస్ అధికారులను ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్ తో మెట్పల్లి డివిజన్ ప్రజల మనో భావాలను కాపాడాలని కోరుతూ ఈరోజు మెట్పల్లి రెవిన్యూ డివిజన్ ఏవో అధికారి విజయ లలితా కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గట్టయ్య, గోరుమంతుల సురేందర్, ఫోట్ట ప్రేమ్, దేశరాజ్ దేవలింగం, పుల్ల రాజా గౌడ్, గుంజేటి రాజరత్నాకర్, నీరటి రాజేందర్, అచ్చ లింగం, గంప శ్రీనివాస్, గుర్రాల విక్రమ్, సజ్జన పవన్ కుమార్, అరవింద్, పాల్గొన్నారు

# హరీష్ కుటుంబానికి విద్యుత్ శాఖ అండగా నిలవాలి...

## వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు



**మెట్టుపల్లి, సెప్టెంబర్ 12, రిపబ్లిక్ న్యూస్:-** హరీష్ కుటుంబానికి విద్యుత్ శాఖ అండగా నిలవాలని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో 15 వార్డులో ఇటీవల ఇబ్రహింపట్నం మండలం లోని బర్దిపూర్ గ్రామంలో విధ్యుత్ శాఖ తాత్కాలిక ఉద్యోగి గా పని చేస్తున్న సాంబార్ హరీష్ స్థంబ పై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుండి పడి కరీంనగర్ రేణి హాస్పిటల్ లో రెండు నెలల పాటు చికిత్స చేయించుకొని వచ్చిన అయనను నర్సింగరావు పరామర్శించారు. అనతరం హరీష్ పరిస్థితి ని పరిశీలించారు నడుము కింది భాగం నుండి కాళ్లలో చలనం లేక ఉన్న సాంబారి హరీష్ ను కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. నర్సింగరావు మాట్లాడుతూ హరీష్ కుటుంబాన్ని వెంటనే విద్యుత్ శాఖ ఆదుకునేలా ఉన్నత అధికారుల దృష్టి సారించాలని, తక్షణమే అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, పై అధికారులతో మాట్లాడాలని, ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తానని హరీష్ విధులు పూర్తయిన అక్కడి ఏఈ , సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ తీసుకెళ్లి పని చేయించడం తప్పని వాక్యనించారు.ఇక్కడ పద్మశాలి సంఘ అధ్యక్షులు ధ్యావనపెల్లి రాజారాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి , మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, సంకు ఆనంద్ , యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, బేతు లక్ష్మణ్ ,గంగారం, గురుడు హనుమాన్లు, బేతు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# భారతీయ సంఘం శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో శుక్రవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సాగ మోహన్, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం,మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, సలహాదారులు ఎంబేరి రవికుమార్, ఏడేళ్లీ ఈశ్వర్, సంకు మనోహర్,ఎంబేరి ఆకాష్, ఎంబేరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ తపాలా కార్యలయం లో ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణి చేస్తున్న రాయికల్ సబ్ పోస్ట్ మాస్టర్ రాజు



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ కార్యక్రమం రాయికల్ తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ రాజు గారి చేతులమీదుగా వివిధ గ్రామాల లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి గారు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కిట్ల పంపిణీ నిరుపేదలకు వారంలాంటిటిదని అన్నారు ఈ కార్యక్రమంలో పోస్ట్ మాన్ మధు బిజెపి ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్ ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సుంటిగీకర్ రాము, అందే శంకర్, చింతల అజయ్, గట్టుపెల్లి రవి లబ్ధిదారులు శ్రీరాముల రవీందర్, ఉరుమల్ల ప్రసాద్, ఉప్పుల బ్రహ్మచారి, సింహరాజు తిరుపతి, గన్నవరం ఆనంద్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన సంక్షేమ పథకానికి మోడీ ప్రభుత్వానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారుప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ కార్యక్రమం రాయికల్ తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ రాజు గారి చేతులమీదుగా వివిధ గ్రామాల లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి గారు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కిట్ల పంపిణీ నిరుపేదలకు వారంలాంటిటిదని అన్నారు ఈ కార్యక్రమంలో పోస్ట్ మాన్ మధు బిజెపి ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్ ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సుంటిగీకర్ రాము, అందే శంకర్, చింతల అజయ్, గట్టుపెల్లి రవి లబ్ధిదారులు శ్రీరాముల రవీందర్, ఉరుమల్ల ప్రసాద్, ఉప్పుల బ్రహ్మచారి, సింహరాజు తిరుపతి, గన్నవరం ఆనంద్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన సంక్షేమ పథకానికి మోడీ ప్రభుత్వానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

# 15 మంది అధికారులు రెవిన్యూ పరిపాలకులుగా పదవి బాధ్యత స్వీకరించారు

## రాయికల్ మండల తాసిల్దార్ నాగార్జున





**రాయికల్ సెప్టెంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి రెవెన్యూ గ్రామ పరిపాలకులు 15 మంది అధికారులు వచ్చారని రాయికల్ తాసిల్దార్ నాగార్జున తెలిపారు

వారికి సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణ కూడా గరదవార్లు దాసరి పద్మవయ్య బద్ది దేవదాస్ ల వద్ద శిక్షణ పొందుతున్నారని ఆయన చెప్పారు రాయికల్ మండలంలో 20 క్లస్టర్ గ్రామంలోని అందులో మనకు 15 మంది పాలనాధికారి వచ్చారని మండలంలోని రైతులతో ప్రజలతో పరిచయాలు ఏర్పాటు చేసుకుంటారని కొంచెం సమయం కూడా పట్టవచ్చు అని ఈరోజు నుండి వారి శిక్షణ పద్మయ్య దేవదాసుల వద్ద శిక్షణ పొందుతున్నారని తాసిల్దార్ నాగార్జున తెలిపారు ?బోర్నపెల్లి,జగన్నాథ్ పూర్,చింతలూర్ గ్రామ పాలన అధికారిగా బత్తుల నరేష్ తాట్లవాయి ,అలియనాయక్ తండా ,కైరిగూడెం, ద్యావనపెల్లి,కట్కాపూర్, గ్రామ పాలన అధికారి గా గౌటే లావణ్య మూటపెల్లి, కొత్తపేట,ఒడ్డెర కాలనీ, గ్రామ పాలన అధికారి ఎం దశ కుమార్ ధర్మజిపెట్,వస్తాపూర్, ఒడ్డెలింగపూర్, మంగ్యనయక్ తండా గ్రామ పాలనా అధికారి,జంపాల స్వప్న ఇటిక్యాల్ గ్రామ పాలన అధికారి అమ్ములు శ్యామ్ రామారావు పల్లి గ్రామ పాలన అధికారి అన్నపు పద్మ రామజిపెట్ గ్రామ పాలనా అధికారి ధార నరేష్ భూపతిపూర్ గ్రామ పాలన అధికారి బైరి సుధీర్

ఆలూరు వీరాపూర్ రాజనగర్ గ్రామ పాలనాధికారి నేరెళ్ల సుచిత్ర రాయికల్ గ్రామ పాలనాధికారి ఎం జలంధర్

కొండాపూర్ గ్రామ పాలనాధికారి తోగిరి రాజేందర్

మైతాపూర్ గ్రామ పాలన అధికారి వెంకట శ్రీనివాస్

కుర్మపల్లె ఉప్పమడుగు కిస్టంపేట్ గ్రామ పాలన అధికారి నేరేటి అంజలి అల్లిపూర్ కుమ్మరపల్లి అయోధ్య గ్రామ పాలనాధికారి బందెల నరేష్ సింగర్ రావ్ పేట్ శ్రీరామ్ నగర్ గ్రామ పాలనాధికారి నహీదా భానులు వచ్చారని రాయికల్ మండల తాసిల్దార్ నాగార్జున ఆదేశాలతో గిర్దవార్ దాసరి పద్మయ్య తెలిపారు

# ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

## ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన, ర్యాలీ

## ఏబీవీపీ, బిజెపి ,బీఆర్ఎస్ నాయకుల మద్దతు -సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం







**తాండూరు సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు నియోజకవర్గంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్, ఏబీవీపీ మద్దతుతో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆందోళన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పట్టణంలోని ఇందిరా చౌక్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా బయలుదేరి తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాని కీ చేరుకొని ఆందోళన నిర్వహించారు.వీరికి మద్దతుగా ఏబీవీపీ, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

మాట్లాడుతూ...గత మూడు సంవత్సరాలుగా

ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులు ఉన్నత చదువులు కూడా చదవలేక పోతున్నారని అన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి మరిచిపోవడమే గాక అన్ని వర్గాల ప్రజలను విద్యార్థులకు, రైతులను కూడా మోసం చేస్తుందని మ%శీ%డి పడ్డారు. ఎన్నికల ముందు విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్ చెల్లిస్తాం, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందిస్తాం, స్కూటర్లు అందిస్తామని దొంగ హామిలు ఇచ్చి మోసం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మరోవైపు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాక కాలేజీల యమాజన్యలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయులు, సందీప్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొప్పి శ్రీహరి, అసెంబ్లీ ఇంచార్జ్ రజనీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, వినయ్, బీఆర్ఎస్ నాయకులు భాను, ప్రైవేటు డిగ్రీ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యాంశం సులభతరం చేసేవి బోధన ఉపకరణాలు

**విద్య ప్రమాణాలు నాణ్యత ను పెంచుతాయి**

**ఉపాధ్యాయులు అందరు బోధనోపకరణాలను ఉపయోగించి పాఠ్య%శీ%శాలను బోదించాలి**

**ఏంపిడిఓ తిరుమల స్వామి, విద్యాధికారి రాములు**







**బషీరాబాద్, సెప్టెంబర్ 12 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం ఉపాధ్యాయుల బోధన అభ్యసన ఉపరణాల (%టీఎవీ%) మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం ను బషీరాబాద్ ఏంపిడిఓ తిరుమల స్వామి విద్యాధికారి రాములు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన ఉపకారణాల వల్ల విద్యార్థులకు ఎంతటీ క్లిష్టమైన పాఠ్యాంశం అయిన సులభం గా అర్థం చేసుకోవడనికి వీలు ఉంటుందని, ఉపాధ్యాయులు అందరు బోధన ఉపకారణాలను ఉపయోగించి పాఠ్యంశాలను బోదించాలని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి టీఎల్ఎమ్ మేళా కు బషీరాబాద్ మండలం నుండి ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఎంపిక అయినా ఉపాధ్యాయులు. తెలుగు పరంగా 1. నస్రిన్ బేగం (మైల్వర్ ). 2. శారద ( బాబు నాయక్ తాండ ) 3. అశ్విని (కంసాన్ పల్లి ) ఆంగ్లం పరంగా 1. అయేషా సమీరా ( బషీరాబాద్ ) 2. గాయత్రి (నవల్గా ) గణితం పరంగా 1. గాయత్రి ( నవల్గా ) 2. అశ్విని ( కంసన్ పల్లి ) 3. శరణ్ ( రెడ్డి ఘనపూర్ ) పరిసరాల విజ్ఞానం పరంగా 1. అఫ్రీన్ బేగం (బషీరాబాద్ ) 2. లావణ్య ( కంసాన్ పల్లి ) 3. షాహిన్ ఉన్నిసా ( మైల్వర్ ) ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో బషీరాబాద్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు షరీఫ్, ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, రవికుమార్, శంకరయ్య, కిరణ్, మోహీద్, అల్లావొద్దిన్, చెంద్రయ్య, నర్సిలు, వెంకటప్ప, ప్రభాకర్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురువందన కార్యక్రమం

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**తాండూరు సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో నిర్వహించిన "గురువందనం" కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం రాత్రి తాండూరు పట్టణం లోనితులసి గార్డెన్ లో తపస్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ ఏ.శ్రీశైలం అధ్యక్షతనతపస్ సంఘంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని "గురువందనం" పేరిట నిర్వహించారు.

ఈ కార్యక్రమం కు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కే.హనుమంతరావు, రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంతారావు, జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బషీరాబాద్ మండల విద్యాధికారి డి.రాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పై తపస్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ ..తాండూర్ నియోజకవర్గంలో తపస్ 2010 సంవత్సరంలో ప్రారంభించబడిందని అప్పటినుండి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పోరాడుతూ, అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉపాధ్యాయుల ఆదరణతో అంచలంచెలుగా ఎదిగిందని అన్నారు. ఆలాగే బషీరాబాద్ మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దాన్ని ఉన్నతిని కాపాడేందుకు ఉపాధ్యాయులందరూ కూడా కృషి చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో సర్వాంగీణ వికాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అలాంటి ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా పేర్కొనబడతారని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కే.హనుమంతరావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఒక జాతీయ భావజాల సిద్ధాంతంతో ఏర్పడిందని, దేశ హితం కోసం విద్య, విద్యహితం కోసం ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుని హితం కోసం సమాజం ఈ విధంగా ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని అన్నారు. ఉపాధ్యాయులు తమ దగ్గరికి వచ్చే బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సరైన విద్య నేర్పినప్పుడే ఆ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా పరిగణించబడతారని అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఒకవైపు విద్యారంగ సమస్యలపైన పోరాడుతూ అదే సమయంలో విద్యార్థుల్లో దేశభక్తి,దైవభక్తి లాంటి భావనలను పెంపొందించేందుకు కృషి చేస్తుందని, భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెట్టేందుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని యాలాల, బషీరాబాద్, పెద్దముల్, తాండూర్ మండలాలకు సంబంధించిన 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్యాట సుభాష్ రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ గాజుల బసవరాజ్, జిల్లా బాధ్యులు మాణిక్ రావు, చంద్రశేఖర్, జనార్దన్ రెడ్డి, నరహరి రెడ్డి, యాలాల్, తాండూర్,బషీరాబాద్, పెద్దముల్ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాసరావు, ఒంగోని బాయి శ్రీనివాస్, సుంకరి రవి,కర్ణం వినోద్ కుమార్, జి.రాజేష్,జంగం సంతోష్ కుమార్, గాజుల వీరేశం, జి.కవిత, సంఘ నాయకులు సిద్రామేశ్వర్, పట్లోళ్ల అనిల్, కొత్త శ్రీనివాస్, మంగళ దోకే, ఎం సంతోష, శోభ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్



# ట్రాఫిక్ నియంత్రణలో నిఘా వైఫల్యం



## పోలీసులు విధులకు మాత్రమే పరిమితం

## ధనార్జనే ధ్యేయం .. విధి నిర్వహణ శూన్యం

**అనంతపురం టౌన్, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం పట్టణంలో ద్విచక్ర వాహన దారులు ప్రయాణంలో ఎటువంటి జాగ్రత్తలు వహించకుండా చరవాణి వ్యాపకంలో పడి ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారు.అయితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టానుసారంగా ఓ వైపు ప్రయాణం చేస్తూ, మరోవైపు నిర్లక్ష్యంతో ద్విచక్ర వాహనాలను నడుపుతూ చరవాణి మైకంలోనే ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.ప్రయాణంలో చరవాణి మోజులో ప్రమాదవశాత్తు జరగరాని సంఘటన ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు.

### ద్విచక్ర వాహనదారుల తప్పిదమా .. నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులదా ..

పట్టణంలో ద్విచక్ర వాహనాలలో ముగ్గురు, నలుగురు, ఐదు మందితో ఇలా ప్రయాణం సరైనది కాదు. వాహనదారులు వీటిని గమనించకుండా వారు వారి ధ్యాసలో ప్రయాణం చేస్తున్నారు. ఇది ప్రమాదం అని తెలిసి కూడా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ తమ ప్రాణాల మీదకు సైతం తెచ్చుకుంటున్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం చట్టపరంగా నేరమే అయినా నిబంధనలను పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ఎవరు పాటించడం లేదు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించి, ప్రయాణంలో చరవాణిలో మాట్లాడుతూ ఓ పక్క ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ చరవానిని ఉపయోగిస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. పోలీసులు కేవలం చలాన్లతోనే కాలయాపన చేస్తున్నారు. చరవాణిలో మాట్లాడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఎందుకు దృష్టి పెట్టడం లేదు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న పోలీసులపై ట్రాఫిక్ డిఎస్పి దృష్టి పెట్టి ఎందుకు గట్టి చర్యలు తీసుకోలేకపోతున్నారు.



### నిఘా వైనం ... చర్యలు శూన్యం

త్రిబుల్ రైడింగ్ పై పోలీసులు ఎందుకు నిఘా ఉంచరు. చరవాణిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై చర్యలు ఎందుకు తీసుకోరు. పట్టణంలో ఇష్టం వచ్చినట్లు ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలగజేస్తున్న త్రిబుల్ రైడింగ్ మరియు చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వాహనాదారులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనదారులపై నిఘా ఉంచడం లేదు. పట్టణంలో ఎక్కడ చూసినా త్రిబుల్ రైడింగ్ ద్విచక్ర వాహనాలు కనిపిస్తాయి. పట్టణంలో ద్విచక్ర వాహనదారులు చరవానిలోనే మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోగా... తోటి ద్విచక్ర వాహనదారులకు భయభ్రాంతుల కలిగించే డ్రైవింగ్ చేస్తున్నటువంటి వారిపై ట్రాఫిక్ పోలీసుల చర్యలు శూన్యమే.




### ట్రాఫిక్ పోలీసులు మత్తు వదలరా..

వాహనదారులు నిబంధనలు.. వంటి చేత్తో డ్రైవింగ్ చేయడం. రోడ్డు మలుపులలో పరిణితి వేగంతో నడపకపోవడం.రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం. వాహనాన్ని అతివేగంతో నడపడం. అందులో భాగంగానే మైనర్లు వాహనాలను నడపడం,మరి ముఖ్యంగా ఎటు చూసినా పట్టణంలో ఇష్టారాజ్యంగా త్రిబుల్ రైడింగ్ చేస్తూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి వారిని పోలీసులు గుర్తించరా. డ్రైవింగ్ చేస్తూనే చరవానితో మాట్లాడుతున్న వారిపై నిఘా ఉంచి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడమే కాక...తోటి ప్రయాణికులను భయభ్రాంతులకు చేయడమే కాక..ప్రయాణంలో ప్రమాదవశాత్తు జరగరానిది ఏదైనా జరిగితే వాటి బాధ్యత ప్రభుత్వానిదా... ట్రాఫిక్ పోలీసులదా..ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన







జరిగితే ద్విచక్ర వాహనదారుల కుటుంబాలలో విషాద ఛాయలు మాత్రమే మిగులుతాయి. ట్రాఫిక్ పోలీసులు త్రిబుల్ రైడింగ్ వాహనదారులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కళారాధన క్విజ్ పోటీలలో విద్యార్థుల విశేష ప్రతిభ

## సీనియర్ క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన గుడ్ షెఫర్డ్, గురురాజా, రోటరీ ఇంగ్లీష్ మీడియం జట్లు

**నంద్యాల , సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)**

:కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఎ ల సంయుక్త నిర్వహణలో,రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈ నెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా శుక్రవారం సీనియర్ విభాగంలో క్విజ్ పోటీలను రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించారు.డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్ గా, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీకాంత్, రవి ప్రకాష్ ల నిర్వహణలో జరిగిన ఈ క్విజ్ పోటీలో 6 పాఠశాలల నుండి ఐదు మందితో కూడిన జట్లు పోటీ పడ్డాయి. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, గాంధీజీ జీవితం, క్రీడలు, సాంస్కృతిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలపై 10 రౌండ్లలో మూడు గంటలపాటు సాగిన క్విజ్ పోటీలో విద్యార్థులు అబ్బురపరిచేలా సమాధానాలు చెప్పి ప్రతిభను చాటుకున్నారు.




క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న డాక్టర్ రవికిష్ణ.

**సీనియర్ క్విజ్ పోటీ విజేతలు:**

పోటాపోటీగా సాగిన ఈ క్విజ్ లో గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలవగా, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానం సాధించింది. కే ఎన్ ఎం పురపాలక పాఠశాల, చాణక్య స్కూల్, టేక్కే పురపాలక పాఠశాల జట్లు స్పెషల్ జ్యూరీ బహుమతులు సాధించారు.

**స్పాట్ డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు**

మధ్యాహ్నం నిర్వహించిన స్పాట్ డ్రాయింగ్ పోటీలో, "దేశ రక్షణలో వీర జవాను లు వారి త్యాగనిరతి" అనే అంశం అప్పటికప్పుడు చెప్పగా జూనియర్, సీనియర్ విభాగాలలో 120 మంది విద్యార్థులు సృజనాత్మక ప్రతిభతో చిత్రలేఖనం చేశారు.శుక్రవారం జరిగిన కార్యక్రమాల నిర్వహణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, బదిరిశెట్టి శ్రీకాంత్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**శనివారం జరిగే పోటీలు**

శనివారం ఉదయం 10 గంటలకు జూనియర్స్ క్విజ్ పోటీలు, సీనియర్స్ కి స్పాట్ వక్తృత్వ పోటీలు, సబ్ జూనియర్ విభాగంలో తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషలలో కథ చెబుతా వింటారా అనే కథ చెప్పే పోటీలు నిర్వహిస్తారు.

# గడివేముల, మిడ్తూరు మండలాలలో ప్రభుత్వ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్

**నంద్యాల, సెప్టెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**

గడివేముల, మిడ్తూరు మండలాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ శుక్రవారం ప్రభుత్వ భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ.... గ్రీన్ కో సంస్థ వారు సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు భూమి కావాలని కోరడం జరిగిందన్నారు. దీంతో సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి గడివేముల మండలంలోని చనకపల్లి గ్రామం, మిడ్తూరు మండలాలలోని నాగలూటి గ్రామాలలో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డిఓ, తహసిల్దార్లతో కలిసి పరిశీలించారు.ఈ భూములకు సంబంధించి సర్వే నెంబర్ల వారీగా జాయింట్ కలెక్టర్ మ్యాపులను పరిశీలించారుఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనలు నడిపిన ఆరు మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి 10,000 జరిమాన

## -నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని వై జంక్షన్ వద్ద శుక్రవారం నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయుచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేశారు. నంద్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా సదరు జడ్జి, ముద్దాయిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమాన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# మైనర్ బాలికను కిడ్నాప్, అత్యాచారం చేసిన ముద్దాయికి 21 సంవత్సరాలు జైలు శిక్ష

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**

మైనర్ బాలికను కిడ్నాప్, అత్యాచారం చేసిన ముద్దాయికి కోర్టు 21 సంవత్సరాలు జైలు శిక్ష, శుక్రవారం 35,000/- రూపాయలు జరిమాన విధించింది. కుమ్మరి మల్లయ్య ఫిర్యాదు మేరకు నంద్యాల పట్టణానికి చెందిన ముద్దాయి సాకే రాజ్ కుమార్ కు న్యాయస్థానం 21 సంవత్సరాలు జైలు శిక్ష, 35,000/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే 14.11.2018వ తేదీన ఫిర్యాది అయిన కుమ్మరి మల్లయ్య, అనునతడు తన కూతురు బాదితురాలు నంద్యాల పట్టణంలోని ఒక ప్రైవేటు స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్నదని, 14.11.2018వ తేదీన సాయంత్రం 05.30 గంటలకు ఫిర్యాది తన భార్యతో సహా వ్యాపారం నిమిత్తం బయటకు పోయి రాత్రి సుమారు 8 గంటలకు ఇంటికి తిరిగి రాగా ఫిర్యాది కూతురు కనపడలేదని, ఫిర్యాది తన కూతురు గురించి వెతికి, విచారించి ఆచూకీ తెలియనందున పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చారు. ఈ కేసును మొదటగా కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు, గర్ల్ మిస్సింగ్ హెడ్ క్రింద నమోదు చెయ్యడమైనది. 11.03.2019వ తేదీన ఈ కేసు లోని బాధితురాలు పోలీస్ స్టేషన్ కు తిరిగి రాబడి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు ఈ కేసులోని గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేయబడినది.

### పోక్సో కేసు బ్రీఫ్ ఫ్యాక్ట్స్

14.11.2018 వ తేదీన సాయంత్రం 7.30 గంటల కాలమప్పుడు ఫిర్యాది అయిన కుమ్మరి మల్లయ్య కూతురు అయిన మైనర్ గర్ల్ అను ఆమెను సాకే రాజ్ కుమార్ అనునతడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి, మోసగించి, ఆమె ఇంటి వద్దనుండి తల్లి తండ్రుల సంరక్షణలో నుండి కిడ్నాప్ చేసి తీసుకొని పోయి, ఆమెను పలు ప్రదేశాలలో తిప్పి, గదులలో బంధించి పలుమార్లు బలవంతముగా ఆమెను శారీరకంగా అనుభవించినాడని, ఏ1 ముద్దాయికి అతని తల్లి తండ్రులు అయిన ఏ2, ఏ3లు చెల్లెలు అయిన ఏ4, ఏ5లు తమ పూర్తి మద్దతు చేసినారని బాధితురాలు చెప్పిన స్టేట్మెంట్ మేరకు ఈ కేసులోని గర్ల్ మిస్సింగ్ సెక్షన్ ను కింద కేసు నమోదు చెయ్యడమైనది. మొదటగా ఎస్.డి.పి.ఓ రాఘువేంద్ర, కేసును దర్యాప్తు చేసి, ఏ1 ను అరెస్టు చేసి, రిమాండ్ కు పంపడమైనది. తదుపరి ఎస్.డి.పి.ఓ చిదానంద రెడ్డి నంద్యాల ఫర్థర్ ఇన్వెస్టిగేషన్ తీసుకొని ఏ2 టు ఏ4 లను అరెస్టు చేసి, రిమాండ్ కు పంపించి చార్జ్ షీట్ దాఖలు చెయ్యడమైనది. ఈ కేసులో 29.10.2019 వ తేదీన శచిదానంద రెడ్డి ఎస్.డి.పి.ఓ నంద్యాల చార్జ్ షీట్ దాఖలు చెయ్యడమైనది. కోర్టు నందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో జడ్జి ముద్దాయికి ఫోక్సో కేసు కింద 20 సంవత్సరాలు జైలు శిక్ష 25,000/- జరిమాన, కిడ్నాప్ కేసు కింద 1 సంవత్సరం జైలు శిక్ష,10,000/- జరిమాన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# రైల్వే కాంట్రాక్టర్ కు జరిమాన




**మహానంది,సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):-**

రైల్వే కాంట్రాక్టర్ కు మైనింగ్ అధికారులు జరిమానా విధించినట్లు తెలిసింది.మండలంలోని అంకిరెడ్డి చెరువు నుండి అక్రమంగా ఎర్రమట్టి ని తరలిస్తూ ఉండడంతో మహానంది పోలీసులు దాడులు నిర్వహించి ఎర్రమట్టి తరలిస్తున్న 6 టిప్పర్లను సీజ్ చేసి మైనింగ్ శాఖకు గత 6 రోజుల క్రితం అప్పగించడం జరిగింది. రైల్వే పనుల్లో భాగంగా నంద్యాల గిద్దలూరు మార్గంలో డబుల్ ట్రాక్ నిర్మాణం కోసం అంకిరెడ్డి చెరువు నుండి మట్టిని 4 టిప్పర్ల ద్వారా తరలించడానికి సంబంధిత శాఖ అధికారులు అనుమతులు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. కానీ అనధికారికంగా ఆ కాంట్రాక్టర్ మరో ఆరు టిప్పర్లను ఏర్పాటు చేసుకొని అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రెవెన్యూ శాఖ వర్గాలు లెక్కల ప్రకారం 4 టిప్పర్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని సమాచారం. పోలీసుల దాడులతో రైల్వే కాంట్రాక్టర్ కు జరిమానా విధించినట్లు తెలుస్తుంది. దాదాపు 3 లక్షల రూపాయలు జరిమాన విధించినట్లు తెలిసింది.

# ఉపాధ్యాయులకు సన్మానం







**మహానంది, సెప్టెంబర్12, (రిపబ్లిక్ న్యూస్):**

మహానంది మండలం గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున ఆధ్వర్యంలో జక్కుల కుటుంబం సహకారంతో టీచర్స్ డే నిర్వహించారు.పాఠశాలలో 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు .ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున మాట్లాడుతూ జక్కుల కుటుంబం వారు పాఠశాల గ్రౌండ్ ను చదును చేయించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడం,మైక్ సెట్ ను అందించడం, ప్రతిఏటా మండల టాపర్స్ కు నగదు బహుమతిని అందించి పాఠశాల అభివృద్ధికి పాటుపడడం మాకు గర్వకారణం అని అన్నారు.ఈ సందర్భంగా జక్కుల దొరస్వామి మాట్లాడుతూ రాధాకృష్ణన్ గొప్ప మేధావి నిరంతర పాటకుడు అత్యున్నత పదవులు అలంకరించినటువంటి ఆదర్శమూర్తి అని అన్నారు.అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని విద్యార్థులను వారి భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని ఉన్నతమైనటువంటి పౌరులుగా తీర్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. యూటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కే.సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఆదర్శవంతంగా చేసుకొని ఉన్నత విలువలు నేర్పి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.గురువుల మాట బంగారు మాట అని వాటిని అమలు చేసి జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జక్కుల చిన్న రంగయ్య,వాణి, జక్కుల ధనరాజ్,విజయ, జక్కుల కనకరాజు,జక్కుల యోసేపు, మహిళా పోలీస్ జక్కుల అరుణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com